# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 01 మే 2025

DIGITAL EDITION




## లోకేష్‌తో సీఎం సరదా ముచ్చట్లు...

ప్రజా గొంతుక డెస్క్ తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి వివాహ వేడుకకు వచ్చిన సమయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ అక్కడే ఉన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, నారా లోకేష్‌లు ఒకేసారి వేదిక మీదకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి, లోకేష్‌లు కాసేపు సరదాగా ముచ్చటించుకున్నారు

# అసెంబ్లీకి రానప్పుడు ప్రతిపక్ష హోదా ఎందుకు

## కేసీఆర్‌పై సంచలన కామెంట్స్ చేసిన సీఎం..

ప్రజా గొంతుక డెస్క్ సభకు రానప్పుడు ప్రతిపక్షహోదా మీకెందుకు?.. సభకు రానప్పుడు ప్రశ్నించే హక్కు మీకు ఎలా వస్తుంది..?అధికారం ఉంటేనే బయటకు వస్తారా.. అంటూ బీఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అధికారం లేకపోతే ఫామ్‌హౌస్ నుంచి బయటకు రారా..? అంటూ ప్రశ్నించారు. తాము పదేళ్లు అధికారంలో ఉంటామని.. కేసీఆర్ పదేళ్లు ఫామ్‌హౌస్‌లోనే ఉండాల్సిందేనంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ సభలో కేసీఆర్..



ప్రభుత్వ పథకాలు ఆగాయంటూ పేర్కొనడంపై సీఎం రేవంత్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ తెచ్చిన పథకాల్లో ఏ పథకం ఆగిందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉచిత కరెంట్, కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా ఎన్నో పథకాలు అమలవుతున్నాయి%ా% ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు కేసీఆర్‌కు కనబడటం లేదా? అని ప్రశ్నించారు.

## టెన్త్ రిజల్ట్ రిలీజ్..

ప్రజా గొంతుక డెస్క్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.ఏడాది రెండు ప్రైవేటు పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు.



## జనాభా లెక్కలతో పాటే "కులగణన"..

### కేంద్రంసంచలననిర్ణయం..

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో త్వరలోనే ఒక సంచలనాత్మకమైన మార్పు చోటు చేసుకోనుంది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణతో పాటు కులాల వారీగా ప్రజల గణాంకాలను సేకరించేందుకు సిద్ధమవుతోంది.మేరకు కేంద్ర కేబినెట్ సమావేశంలో ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కులాల ప్రాతిపదికన సమగ్రమైన జనాభా లెక్కలు చేపట్టకపోవడం గమనార్హం. అయితే, దేశంలో వివిధ సామాజిక వర్గాల, స్థితిగతులు, వారి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడానికి కులగణన ఎంతో అవసరమని పలువురు విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రధానంగా కాంగ్రెస్ పార్టీతో సహా అనేక విపక్ష రాజకీయ పార్టీలు కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి.



## అంగన్వాడీ చిన్నారులకు వేసవి సెలవులు

ప్రజా గొంతుక డెస్క్ తొలిసారిగా అంగన్వాడీ చిన్నారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అంగన్వాడీ చిన్నారులకు నెల రోజుల పాటు సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది.తల్లిదండ్రులు, అంగన్వాడీ యూనియన్ల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో బుధవారం అంగన్వాడీ యూనియన్లతో డైరెక్టర్ కాంతి వెస్లీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు వేసవి సెలవులపై చర్చించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో మే 1 నుంచి సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు.



## ఏటీఎం ఛార్జీల బాదుడు..



ప్రజా గొంతుక డెస్క్ జేబులో ఏటీఎం కార్డు ఉంటే, మీకు అవసరమైన చోట నగదు తీసుకోవచ్చు. కానీ మే 1 నుండి మీరు ఏటీఎం నుండి డబ్బు తీసుకోవడానికి లేదా బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి మునుపటి కంటే ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది.మే 1, 2025 నుండి, మీరు వేరే బ్యాంకు ఏటీఎం నుండి ఒక నిర్దిష్ట పరిమితి తర్వాత డబ్బు తీసుకుంటే రూ. 17 చెల్లించడానికి బదులుగా, మీరు ఇప్పుడు రూ. 19 చెల్లించాలి. బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి ఛార్జీని కూడా రూ. 7 నుండి రూ. 9 కి పెంచారు. బ్యాంక్ తన కస్టమర్లకు మెట్రో నగరాల్లోని ఇతర ఏటీఎంలలో నెలకు 5 ఉచిత లావాదేవీలు, నాన్-మెట్రోలలో 3 ఉచిత లావాదేవీల పరిమితిని ఇస్తుంది. ఇది కాకుండా మీరు లావాదేవీపై ఈ పెరిగిన ఛార్జీని చెల్లించాలి.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/జోగులాంబ గద్వాల్



ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట వెంకటాపురం లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు. వేద పండితులు, ఈవో ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు . ముందుగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది. నూతన కళ్యాణ మండపం ను ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు నాయకులు ఉరుకుందు, శేఖర్ రెడ్డి రాజేష్, ఆంజనేయులు చంద్రశేఖర్, వెంకన్న గౌడ్, హరి ప్రసాద్ గౌడ్, అమరేష్, శేఖర్ రెడ్డి, టిచర్ గోవిందు, ఆంజనేయులు,గోపి, యూత్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, యువ వీరేష్, కాసీం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠానికి విరాళం అందజేసిన వనజా విజయ్ కుమార్ దంపతులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 30:



మెదక్ జిల్లా.శివంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గురుపీఠంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిర గోపురానికి బంగారు కలశాన్ని, బంగారు యంత్రాలను సమర్పిస్తామని విగ్రహ ప్రతిష్ట రోజు అన్న ప్రసాద వితరణ కూడా శ్రీ విజయ్ కుమార్ వనజా దంపతులు నిర్వహిస్తామని ప్రకటించారు. వారికి వారి సంతానానికి వారి కుటుంబ సభ్యుల కు ఆ దత్త స్వరూపులు సాయినాథుని ఆశీస్సులు సదా వర్షించాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యముతో జీవించాలని ఆ షిరిడి సాయినాథుని ప్రార్తిస్తున్నాము. వారి స్వ గృహములో గల షిరుఢి సాయినాధుడు ధరించిన ఒకటిన్నర కిలోల బరువు గల బంగారు కిరీటాన్ని దర్శించి స్పృశించి ప్రణమిల్లి తరించాము అని తెలియ చేయుటకు సంతోషిస్తున్నాము. గ్రామ పురోహితులు శాస్తుల వామన శర్మతో కలిసి శ్రీ గురు పీఠం గూడూరు ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, నోముల హనుమంతు, సమిష్టిగా శ్రీ విజయ్ కుమార్ శ్రీమతి వనజ దంపతులు షిరిడి సాయి సేవలో షిరిడి మందిర గోపురానికి సమాధి మందిరము బంగారుమయం చేసిన వారి నివాసంలో కలిసి బాబా జన్మాష్టలం ప్రతి నుండి తెచ్చిన శాలువాతో సత్కరించి శ్రీ గురు చరిత్ర, శ్రీ గురు పీఠం వైభవమును తెలిపే పుస్తకాలు బాబా, విభూతిని శ్రీ విజయ్ కుమార్ దంపతులకు అందజేయడం జరిగింది.

# పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే గారు

ప్రజా గొంతుక న్యూస్/జోగులాంబ గద్వాల్



ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని కె.టి దొడ్డి , ధరూర్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ లిబండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డిగారులి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జరిగినది. ఎమ్మెల్యే గారి వెంట నాయకులు మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు చంద్రశేఖర్, రామకృష్ణ రెడ్డి,వెంకన్న గౌడ్, సురేందర్ రెడ్డి , అమరేష్, హరిప్రసాద్ గౌడ్ వెంకటేష్, చెన్నారెడ్డి, గోపాల్ యాదవ్ , తిక్కన , ఖాజా, హనుమంతు, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండల పరిధిలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును ఆయన తన చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు. గోవిందపురం ఏ గ్రామానికి చెందిన మరీదు వెంకటేశ్వరరావు కి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో లబ్ధిదారుడికి అందజేశారు. లబ్ధిదారుడు వెంకటేశ్వర్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, టెలికం డైరెక్టరీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సుచిత్ర లో స్ప్రింట్ డయగ్నోష్టిక్స్ ప్రారంభం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర మెయిన్ రోడ్ రామ్ రాజ్ నగర్ కాలనీ గేట్ 2 వద్ద డాక్టర్ డి.భరత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన స్ప్రింట్ డయగ్నోష్టిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి స్ప్రింట్ డయగ్నోష్టిక్స్ సెంటర్ ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.ఈ కార్యక్రమం లో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు, ప్రభాకర్ రెడ్డి, సిద్దిరాములు, సుధాకర్ గౌడ్,హన్మి రెడ్డి, శ్రీనివాస్,యేసు, తిరుపతయ్య, సతీష్, యశ్వంత్, పాపయ్య, నదీమ్, వెంకు తదితరులు పాల్గొన్నారు.

# సుచిత్ర లో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక స్ప్రింట్ డయాగ్నోస్టిక్ 6వ శాఖ ప్రారంభం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్





హైదరాబాద్‌లో విశ్వసనీయతతో కూడిన ప్రముఖ డయాగ్నొస్టిక్ సేవల సంస్థ స్ప్రింట్ డయాగ్నొస్టిక్స్, ఉత్తర హైదరాబాద్‌లోని సుచిత్రలో తమ 6వ ఆధునిక కేంద్రాన్ని ప్రారంభించింది. గేట్ నం.2, రామరాజ్ నగర్ కాలనీ పక్కన మైన్ రోడ్, సుచిత్రలో ఈ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిలుగా స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ విప్ కెపి. వివేకానంద గౌడ్, డైరెక్టర్- బిఎస్ఆర్ పౌల్ట్రీ ఫామ్స్ డి బ్రహ్మానంద రెడ్డి, బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భారతసింహ్ రెడ్డి లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్ప్రింట్ డయాగ్నొస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భరత్ రెడ్డి మాట్లాడుతూ....ప్రతీ ఒక్కరికి ఖచ్చితమైన,తక్కువ ఖర్చుతో కూడిన ప్రీమియం డయాగ్నొస్టిక్ సేవలు అందించడమే మా లక్ష్యం. సుచిత్ర సెంటర్ ప్రారంభంతో ఉత్తర హైదరాబాద్ ప్రజలకు మరింత సమీపంగా సేవలు అందించబోతున్నాం" అని తెలిపారు.కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ....ప్రతి సమాజ అభివృద్ధికి ఆరోగ్య సేవలు ఎంతో కీలకమని మారుతున్న జీవనశైలితో కొత్తకొత్త ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయి. మనిషినిబట్టి చికిత్స మారుతోంది. దీంతో వైద్య సేవల రంగంలో ఇప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలదే కీలకపాత్ర అయిందన్నారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాలు (డయాగ్నోస్టిక్ సెంటర్లు) ముఖ్య భూమిక పోషిస్తున్నాయని, ఆసుపత్రుల అవసరాలకు తగ్గట్టుగా మారుతున్న కాలానికి అనుగుణంగా ఇవి నూతన టెక్నాలజీని సొంతం చేసుకుంటున్నాయి అని అన్నారు.సుచిత్ర ప్రాంత ప్రజలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రశంసించారు. స్ప్రింట్ డయాగ్నోస్టిక్ సీ ఓ ఓ తరుణ్ ఆదిత్య మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా సుచిత్ర సర్కిల్ నందు ప్రాంభించడం జరిగిందన్నారు.ఈ కేంద్రంలో ఎమ్ఆర్ఐ, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్, టూడీ ఎకో, పాథలజీ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్, మాలిక్యూలర్ బయాలజీ ప్రత్యేక పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేగాక ఉచిత హోమ్ స్యాంపుల్ కలెక్షన్ సౌకర్యం కూడా ఉందన్నారు. స్ప్రింట్ డయాగ్నోస్టిక్ యాప్ సదుపాయం కూడా ఉందన్నారు. అతి తక్కువ సమయంలో ఫలితాలను అందించగల నైపుణ్యత స్ప్రింట్ డయాగ్నోస్టిక్స్ సొంతం అని అన్నారు.స్ప్రింట్ డయాగ్నొస్టిక్స్ ఇప్పటికే జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, ఎల్బీ నగర్, ఏఎస్ రావు నగర్, జేఎన్టీయూ మెట్రో స్టేషన్ దగ్గర్లో, నిజామాబాద్, కరీంనగర్ జిల్లా ప్రాంతాల్లో అత్యాధునిక డయాగ్నోస్టిక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాలి...

జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక):





పదవి విరమణ చేసిన పోలీసు అధికారినీ ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. జిల్లా లో సుమరు 36 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న ఉండవల్లి పోలీస్ స్టేషన్ ఏ. ఎస్సై సుబ్బారెడ్డి దంపతులను జిల్లా ఎస్పీ తన ఛాంబర్లోఘనంగాసన్మానించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం ఏంతో అభినందనీయం ఆని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని అన్నారు. వారి సర్వీస్ కు సంబంధించిన రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని " పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని, పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి . ఎస్పీ మొగిలయ్య, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఆలంపూర్ సీఐ రవి బాబు, ఉండవల్లి ఎస్సై మహేశ్, డీసీ అర్బి ఎస్సై షకూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వరుడు జయంతి


జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30( ప్రజా గొంతుక):




సమాజంలో కుల,వర్ణ,లింగ వివక్షతను వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయవాది శ్రీ మహాత్మా బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం ఆవరణంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని,బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీ మహాత్మా బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ భేదాలు లేని సమసమాజ నిర్మాణం కోసం గళం విప్పి సమానత్వాన్ని ప్రబోధించి సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు.మహిళలకు గౌరవస్థానం ఇవ్వడం, సాధికారత కల్పించడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. శ్రమకు గౌరవం, నీతి, నిష్ఠ,సత్యాన్ని బసవేశ్వరుడు తన జీవిత విధానంగా మార్చుకున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆదర్శాలను అనుసరించి, సమాజంలో మంచి మార్పుకు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఆయన వచనాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు,బిసి సంక్షేమ అధికారి రమేష్ బాబు, ఏఓ నరేందర్, అధికారులు, సంఘం సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ బోడుప్పల్ మున్సిపల్ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆదర్శ వివాహం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రీమతి దానగళ్ళ అనిత యాదగిరి
మేడిపల్లి మండలం 30 ఏప్రిల్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ లోనీ రాజీవ్ నగర్ కమిటీ హాల్ గణేష్ మండపంలో జరిగిన అమ్మ ప్రేమ ఫౌండేషన్/ బోడుప్పల్ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు ఆదర్శ వివాహాలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ దానగళ్ళ అనిత యాదగిరి , 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేశ్ యాదవ్13వ డివిజన్ అధ్యక్షులు గోపు రాములు ,రాజీవ్ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు నానాజీ ,డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్ ,ప్రధాన కార్యదర్శి అమరేందర్, రాజగోపాల్, సతీష్, సంతోష్, అజిత్, నాగేందర్, రాజీవ్ నగర్ యూత్ అధ్యక్షులు గడ్డి రమేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది... డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాంగుల వివాహానికి గణేష్ మండపాన్ని ఇచ్చి పూర్తిగా సహకరించిన దానగళ్ళ యాదగిరి దివ్యాంగుల సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది....

# వివాహ వేడుకకుహజరైన?


ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి.



కర్నూలు జిల్లా కేంద్రంలోని జి.ఆర్.సి. కన్వెన్షన్ హాల్ జరిగినటువంటి పంచలింగాల గ్రామానికి చెందిన నర్వ రాజశేఖర్ రెడ్డి కుమార్తె ( అనీష వేడ్స్ రేవంత్ రెడ్డి )ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుబి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన...

–కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు
–మోజేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గట్టు మండలం అధ్యక్షులు
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు అన్న కుమారుడు వివాహానికి బుచ్చి బాబు ఆహ్వానం మేరకు ఈ వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# మహదేవపురంలో ఆగ్రా స్వీట్ హౌస్ ప్రారంభించిన కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్, మహదేవపురంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆగ్రా స్వీట్ హౌస్ ను ప్రారంభించారు.అనంతరం నిర్వాహకులతో కలిసి స్వీట్ హౌస్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్వీట్ హౌస్ నిర్వాహకుడు పాపాలాల్ దేవ్డ, నరేష్, హీరా లాల్, శివరాజ్, మోజీ రామ్, మస్రాజ్ విషెస్, హనుమాన్ కచ్వా, కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని 126 – జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లోని సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో బుధవారం నిర్వహించిన 18వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి చైర్మెన్ సుభాన్
మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ గడ్డం క్రిష్ణ రెడ్డి..ప్రజా గొంతుక న్యూస్ (మల్దకల్)



ఈరోజు గద్వాల నియోజకవర్గం – మల్దకల్ మండలం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం మల్దకల్ లో – పాల్వాయి – పావనం పల్లి – ఉలిగేపల్లి – దాసరిపల్లి గద్వాల మండలం – కొండపల్లి– కాకులారం – అయిజ పట్టణంలోని %వీది=% ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట పెద్దపల్లి అజయ్, మద్దెలబండ నారాయణ, పావనంపల్లి జయరాములు, పాల్వయి శివరాం రెడ్డి, చింతలకుంట రఘుకుమార్ శెట్టి, మల్దకల్ %వఞ ఎజ్ూఝ% ఎల్క వెంకటన్న,కాశపోగుతిమ్మారాజు,కాకులారం జయన్న,కె ఆర్ చెర్వు ఆంజనేయులు, రామచంద్రుడు,దాసరి పల్లి భరత్ రెడ్డి, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,%వీ=ఖీ% వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన పేదవారికి ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు మాత్రమే ఇల్లుఇవ్వడం జరిగింది!

ప్రజా గొంతుకు ప్రతినిధి ( ఉప్పరగొని లింగస్వామి ) మునుగోడు :

మునుగోడు నియోజకవర్గంలోని గట్టుపల్ మండలం అంతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన పేదవారికి ఇవ్వకుండా బలిసిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇండ్లు ఇవ్వడం జరిగింది. మా యొక్క ఊర్లోనే కాదు మునుగోడు కాంసెన్సీ వాయిస్ గా ఇదే విధంగా జరుగుతున్నది. కాంగ్రెస్ నాయకుడు. బిజెపి నాయకుడు. టిఆర్ఎస్ నాయకుడు. సిపిఐ పార్టీ నాయకుడు. అని చూడకుండా పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వమంటే గ్రామాలలో కమిటీలు వేసుకొని గ్రామ కమిటీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్ళనే ఉంచి వాళ్లు ఎవరికైతే చెప్తే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తే వాళ్లకే ఇల్లు ఇవ్వడం జరుగుతుంది. కావున దీనిపైన మాకు కాంగ్రెస్ గవర్నమెంట్ పైన రాష్ట్ర ప్రభుత్వం పైన అర్హులైన పేదవాళ్లకు లబ్ధిదారులకు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారని మాకు ఈ కాంగ్రెస్ పాలనపై నమ్మకం పోయింది. కావున గౌరవనీయులైన సంబంధిత జిల్లా కలెక్టర్ గారు శ్రీమతి శ్రీ ఇలా త్రిపాటి మేడం గారు ఇప్పటి విషయంపై స్పందించి అర్హులైన పేదవాళ్లకు న్యాయం చేస్తారని అంతంపేట గ్రామ ప్రజల తరపున బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల్ల రాజు గౌడ్ అడగడం జరిగింది.



# ఆషాడం బోనాల తేదీలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

మేడిపల్లి మండలం 30 ఏప్రిల్ 20 25 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆషాడమాసం బోనాల షెడ్యూల్ ప్రకటించింది. మొదటగా జూన్ 26 న గోల్కొండలో బోనాలు సమర్పించడంతో మొదలవుతాయి. తదుపర అదే రోజున గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పిస్తారు. అత్యంత ఆడంబరంగా నిర్వహించి ఈ బోనాల జాతర లష్కర్ బోనాలు జూలై 13న జులై 20న లాల్ దర్వాజా బోనాలు సమర్పిస్తారు. జులై 24 తో హైదరాబాదులో బోనాల ఉత్సవాలు ముగుస్తాయని అధికారులు తెలియజేశారు. ఈ బోనాల జాతరలో పోతురాజుల విన్యాసాలు, ఫలారా బండ్లు తీయడం ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. చివరగా భవిష్యవాణితో ముగుస్తుంది. మన రాష్ట్ర పండుగలలో బతుకమ్మతోపాటు బోనాల పండుగకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.

# అంగన్వాడీలకు వేసవి సెలవులు.. టేక్ హెూం రేషన్ ద్వారా సరకులు సరఫరా

మేడిపల్లి మండలం 30 ఏప్రిల్ 2025 ప్రజా గొంతుకు ప్రతినిధి


హైదరాబాద్: రాష్ట్రంలోని అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. మే 1 నుంచి నెల రోజుల పాటు సెలవులు ఇస్తున్నట్లు వెల్లడించింది. వేసవి సెలవుల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు టేక్ హెూం రేషన్ ద్వారా గుడ్లు, సరకులు సరఫరా చేయనున్నట్లు తెలిపింది. ఈ సెలవుల్లో అంగన్వాడీ టీచర్లను ఇంటింటి సర్వే వంటి విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.



# 87.5% సాధించిన పదవ తరగతి ఫలితాలలో అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల...

పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయుల తరఫున అభినందనలు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అమరవాయి పరీక్షకు హాజరైన విద్యార్థులు బాలురు 21 బాలికలు 19 మంది మొత్తం 40 మంది గాను బాలురు 19 మంది పాసయ్యారు.బాలికలు 16 మంది పాసయ్యారు.మొత్తం 35 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ స్థానంలో సద్దాలోనిపల్లి గ్రామానికి చెందిన ఎలుక రవి ప్రథమ స్థానం,ద్వితీయ స్థానం పి.అభిషేక్, అమరవాయి, తృతీయ స్థానం బి.ప్రవీణ్ అమరవాయి గ్రామ స్కూల్ విద్యార్థులు మట్టిలో మాణి క్యాలు, విద్యార్థుల ఉపాధ్యాయులు మరియు బంధుమిత్రులు వారి తల్లిదండ్రులు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఇంకా ముందు భవిష్యత్తులో మంచిగా చదువులు చదివి ఉన్నంత స్థానంలో ఉండాలని కోరారు.


SSC March 2025 RESULTS

Name of the School : ZPHS AMARAVAI, Maldakal(M)

హాజరైన విద్యార్థుల సంఖ్య : బాలురు - 21 + బాలికలు - 19 = 40

పాసైన విద్యార్థుల సంఖ్య : బాలురు - 19 + బాలికలు - 16 = 35

ఉత్తీర్ణతా శాతం : 87.5 %

పాఠశాలలో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులు :

| ప్రథమ స్థానం | ద్వితీయ స్థానం | తృతీయ స్థానం |
|---|---|---|
| ఎల్కు రవి | పి అభిషేక్ | బి ప్రవీణ్ |
| 474 | 465 | 459 |
| సద్దలోని పల్లి | అమర వాయి | అమర వాయి |

# బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త,

మహాత్మా బసవేశ్వరుడికి విశిష్ట పూజలు ప్రజా గొంతుక,చౌడాపూర్:







తొలి సంఘసంస్కర్త,అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బసవ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు.మండల పరిధిలోని చౌడపూర్,మందిపాల్,మరికల్ గ్రామాల్లో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు...బసవ జయంతి సందర్భంగా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో శివాలయాల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు..బసవేశ్వర చిత్రపటాలకు విశిష్ట పూజలు చేశారు.పలువురు మాట్లాడుతూ...సమాజంలో కుల వ్యవస్థను,లింగ వివక్షతను,వర్ణ బేధాలను సమూలంగా నిర్మూలించి వ్యతిరేకించి,కాయకమే కైలాసమని,దేవుడు మనిషిలోనే ఉన్నాడని తెలిపిన మహానుభావుడు బసవేశ్వరుడని,ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు..బసవ నియమాలను,బసవ పురాణాలను స్ఫూర్తి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రభులు,ఎంపీడీవో సోమలింగం,డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి,సూపరిండెంట్ రమేష్,మండల వీరశైవ సమాజం పెద్దలు మఠం రాజశేఖర్,మఠం చంద్రశేఖర్,జి.రాజశేఖర్,ఎ.శివకుమార్, ఆనంద్,డా.శరభలింగం,కోకటం శివశంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మండల బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,పిఆర్టియు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రంగారెడ్డి,మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పరిగి అశోక్,వీరశైవలింగాయత్ సమాజ సభ్యులు ఎస్.వీరేశం,శశిధర్,జి.అశోక్, చౌదరి శేఖర్,నాగలింగం,రాజలింగం,విజయ్,గౌరీ శంకర్,శరత్,వినయ్,చంద్రకాంత్,మణికంఠ,భరత్,శివానంద్ పలు సంఘాల నాయకులు గోపాల్ నాయక్ మాసయ్య,సలీం,రాజు నాయక్,పాండురంగయ్య,రాజశేఖర్, రాము,రమేష్,సంపత్,బాలు,నజీర్,కుమార్,దాసు,గోపాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జోగులాంబదేవస్థానంఅభివృద్ధికిసమగ్ర ప్రణాళికతోపాటు

అన్ని అంశాలకు అంచనాలు సిద్ధం చేసి,వాటిని కార్యరూపంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30( ప్రజా గొంతుక):



బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, దేవస్థాన అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీలేఖ దేవస్థానం అభివృద్ధిపై పలు డిజైన్ ప్రతిపాదనలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారుదేవస్థానానికి సంబంధించి దిశానిర్దేశక బోర్డులు చారిత్రక ప్రాధాన్యతను ప్రతిబింబించేలా, పెద్ద అక్షరాలతో ఆకర్షణీయంగా రూపొందించేల, అంచనాను సిద్ధం చేసి ఒక వారంలోపుగా ఆర్ అండ్ బి శాఖకు అందించాలని అన్నారు. పుల్లూర్ జంక్షన్, అలంపూర్ చౌరస్తాలో “శక్తిపీఠం” మాన్యుమెంట్‌ను రూపకల్పన చేసి,తక్కువ నిర్వహణతో ఉండే ల్యాండ్‌స్కేపింగ్,రైలింగ్ కోసం అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. బస్ స్టాప్ ప్రజెంటేషన్‌లో చూపిన డిజైన్ ప్రకారమే నిర్మాణం, ఖర్చు అంచనాతో అమలు చేయాలన్నారు.ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి, సంగమేశ్వర, పాపనాశి ఆలయాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లకు తగిన అంచనాలను సిద్ధం చేసి, నిర్మాణాన్ని దేవాదాయ శాఖ ద్వారా అమలు చేయాలని అన్నారు. సంగమేశ్వర ఆలయంలో పచ్చదనం పెంపుదల, ల్యాండ్‌స్కేపింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని పురావస్తు శాఖను సూచించారు.పచ్చదన సంరక్షణకు నీటి సరఫరా, తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.ప్రతీ అంశానికి తగిన విధంగా ఖర్చు అంచనాలను సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందజేసి, వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీవో శ్రీనివాసరావు,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి,ఆర్కిటెక్ శ్రీలేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతి రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ ప్రగతి, తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక ఆకాశ్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొన్న వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం ఎస్ఎంఆర్ ఏ సి ఫంక్షన్ లో జరిగిన దుబ్బాక ఆకాశ్ రెడ్డి వివాహ వేడుకలు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆయనతోపాటు షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి విజయవాడలో ఘన స్వాగతం పలికిన జవ్వాజి ఆనందరావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి సీఎం ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి విజయవాడ కంకిపాడు ఎలిఫడ్ వద్ద ఘన స్వాగతం పలికిన జవ్వాజి ఆనందరావు దోర్నాల వెంకట రవి ఆవుల గురుబ్రహ్మం తదితరులు స్వాగతం పలికినారు.





# వక్ఫ్ సవరణ చట్టం అప్రజా స్వామీకమైనది

పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు....ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిరలో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ మరియు వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా బహిరంగ సభకు హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతదేశ ప్రజల మధ్య మత చిచ్చు రగిలించేందుకే ఈ చట్టాన్ని సవరణ చేసిందని ఈ సవర్ణ ముస్లిం మైనార్టీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. కాబట్టి ఈ సవరణను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం భారతీయులకు మత స్వేచ్ఛను ప్రసాదించిందని భారతీయులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చని మత విషయాల్లో రాజకీయ జోక్యం తగదని అన్నారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో చెప్పుకునే స్థాయిలో అభివృద్ధి సాధించలేక పోయిందని పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు నిత్యం పెరుగుతున్నాయని ధరల పెరుగుదల సామాన్యుల సాధారణ ప్రజల నడ్డి విరుస్తున్నాయని వీటన్నిటినీ పక్కదారి పట్టించేందుకు ఇలాంటి చట్టాలు తీసుకురావడం వాస్తవాలను ప్రజలు గమనించకుండా చేయడం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ విధానంగా మారిందని అన్నారు. ఈ సభ కార్యక్రమానికి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు పార్టీ బోనకల్ మండల కార్యదర్శి కిలారి సురేష్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పట్టణ నాయకులు పాపినేని రామనసయ్య తేలపోలు రాధాకృష్ణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# టాడ్ ఏరోస్పేస్ ఫస్టనర్స్ ప్రయివేట్ లిమిట్ కార్మికులను వెంటనేవిధుల్లోకి తీసుకువాలి

–జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ పారిశ్రామిక ఏరియాలోని ప్రశాంత్ నగర్ లో ఉండే టాడ్ ఏరోస్పెస్ ఫస్టనర్స్ ప్రయివేట్ లిమిట్ పని చేస్తున్న 7 మంది కార్మికులను యూనియన్ పెట్టారు అని విధులలోకి రావొద్దు అని యాజమాన్యం చెప్పడం అంటే రాజ్యాంగం నీ హేళన చెయ్యడమే అని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. యాజమాన్యం వెంటనే 7 మంది కార్మికులను విధులల్లో తీసుకోవాలని అన్నారు.లేనిపక్షంలో కంపెనీ ముందు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కంపెనీ కార్మికులు పి.కుమార్,పి.భాస్కర్ రావు, ఎం రహీమ్ భాయ్, గణేశ్వర్ రావు, పి. బాబు రావుఎం సత్యనారాయణ రెడ్డి, కె. వినేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాల నిర్మూలనకు అశ్రీత ఎన్జీఓ ఉద్యమం

మత పెద్దలతో కలిసి అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కోఆర్డినేటర్ నాగరాజు నేతృత్వంలో
ప్రజా గొంతుక /ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్:




తెలంగాణ రాష్ట్రంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు అశ్రీత ఎన్జీఓ ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మత పెద్దల సహకారంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగరాజు, వారి సంస్థలో పనిచేస్తున్న, ఎన్జీవో నాయకుల నేతృత్వంలో ముందుకు సాగుతున్నాయి.ఇటీవల ఇబ్రహీంపట్నంలోని మసీదులో నిర్వహించిన సమావేశంలో మత పెద్దలు మాట్లాడుతూ”బాల్యంలో వివాహం జరిగితే విద్యాధ్యయనంలో అంతరాయం కలుగుతుంది. అంతేకాదు, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. బాలికలు కనీసం 18, సంవత్సరాలు, బాలురు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేసుకోవాలి. అప్పుడే వారు తమ జీవితం పై పట్టుదలతో ముందుకు సాగగలుగుతారు” అని తెలిపారు.లిఅశ్రీత ఎన్జీఓ ప్రతినిధులు మాట్లాడుతూ లి“మత పెద్దల మద్దతుతో బాల్యవివాహాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మేము కృషి చేస్తున్నాం. ఇది ఒక సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం” అని తెలిపారు.సంస్థ ఈ ఉద్యమం ద్వారా సమాజంలో శాశ్వత మార్పు తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాలకు ప్రజలు సమర్థన తెలియజేయాలని నాయకత్వం కోరుతోంది.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనికోరుతూ రైల్వే స్టేషన్ సెంటర్లో నిరసన ధర్నా నిర్వహించిన రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలుమావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై జరుగుతున్న దాడులను, హత్యలను హత్యాచారాలను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్ష వహించగా సిపిఐ జిల్లా సమితి నాయకులు సలిగంటి శ్రీను,ప్రజా ఫ్రంట్ కో-కన్వీనర్ మెంతన సంజీవరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు,పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్ రావు,తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు వరదబోయిన బాబు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్‌లి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి ప్రాంతాలపై ఆదివాసీలపై దాడులు బూటకపు ఎన్కౌంటర్లో కొనసాగిస్తూ ఏజెన్సీ ప్రాంతాన్ని అల్లకోలాలం చేస్తుంది.ఆదివాసిల అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం నూతన అడవి సంరక్షణ నియమాలు తీసుకువచ్చి పిసా యాక్ట్,1/70, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు.ఆదివాసుల కోసం ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆదివాసీలను వారి తరఫున నిలబడ్డ నాయకులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. మావోయిస్టులు మేము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి లెటర్లు పంపిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోగా ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలని విచ్చలవిడిగా కాల్చి చంపుతుందని ఆరేళ్ల పసి పిల్లల నుండి 60 ఏళ్ల ముసలి వరకు చంపేస్తున్నారని ఇది చాలా బూటకపు చర్యలని వారు అన్నారు.నిజంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలనుకుంటే ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలు అయితే కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మావోయిస్టుల పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలని వారు డిమాండ్స్ ని చర్చించాలని ఆదివాసులపై ఆదివాసి ప్రాంతాలపై దాడులు నిర్వహిస్తున్న కేంద్ర సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో పెట్టిన సైనిక క్యాంపులను రద్దు చేయాలని ఈ ధర్నాలో వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు మల్లెల రామనాథం,గుగులోతు ధర్మ,పూనెం రంగయ్య,ఎట్టి ప్రశాంత్,రామటంకి అశోక్,చంద్రగిరి శ్రీను,డి.ప్రసాద్,కల్తి వెంకటేశ్వర్లు,సున్నం భూలక్ష్మి,వెంకటమ్మ,ప్రణయ్ కొండలరావు,ప్రభాకర్,రాజశేఖర్,గుగులోతు రామచంద్రు,తదితరులు పాల్గొన్నారు.




## చలో వరంగల్ రజోత్సవం విజయవంతం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని కలిసిన మాజీ కార్పొరేటర్ అర్జున్

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో

మీర్పేట్: చలో వరంగల్ రజోత్సవ సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా మిర్పేట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీమతి పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరియు బడంగ్‌పేట్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్.ఈ సందర్భంగా వారు సభ విజయవంతం అయ్యినందుకు ఆమెకు అభినందనలు తెలియజేశారు. సభలో ప్రజల ఉత్సాహం, కార్యకర్తల సమన్వయంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బొట్టు వెంకటేష్ గౌడ్, కర్నకోట నరేష్, అమడాపురం రాజు గౌడ్, నరిమల్ల శ్రీనివాస్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, పవన్ కుమార్, గిరి, శివ, కిట్టు, సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ లోగో ను ఆవిష్కరించిన జస్టిస్ చంద్రకుమార్

శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాగొంతుక) :



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,అసెంబ్లీ టైగర్,యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ లోగో ను ఆవిష్కరించిన జస్టిస్ చంద్రకుమార్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో, చట్టసభ శాసనసభ లో ఓంకార్ గారి పాత్ర నేటి రాజకీయాల్లో అందరికీ ఆదర్శం అని రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్ర కుమార్ అన్నారు.ది:-30-4-2025 రోజున ఓంకార్ భవన్ బాగ్ లింగంపల్లిలో ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ లోగో ను జస్టిస్ చంద్ర కుమార్ యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె మల్లేష్, తుడుం అనిల్ కుమార్,పల్లె మురళి,ఎ.కిష్టయ్య, కర్ర దానయ్య గార్లతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ... ఓంకార్ రాజకీయాలను సేవ గా భావించి ప్రజల కోసం అహోరాత్రులు పోరాడిన నేత అని, శాసనసభ లో ఓంకార్ అనేక ప్రజా సమస్యలపై ముందు తాను అధ్యయనం చేసి ఆ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడె వారిని, అవసరం అయితే వాయిదా తీర్మానాలు పెట్టే వారు అని ఓంకార్ అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పే పరిస్థితి ఉండేది కాదు అని, ఓంకార్ అసెంబ్లీ లో సకల వర్గాల సంక్షేమం కోసం యావత్ రాష్ట్ర ప్రజలందరి సమస్యలపై పోరాడిన నాయకులు అని అలాంటి నాయకుని శతజయంతి వార్షికోత్సవాలు నిర్వహణ నేటి తరానికి స్ఫూర్తి ఇస్తుందని, ఓంకార్ నిర్మాణం చేసిన ప్రజా పోరాటాల మార్గం లో వేగవంతమైన మరిన్ని ప్రజా పోరాటాల నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యంసిపిఐ ( యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ.. అసెంబ్లీలోనే కాకుండాకామ్రేడ్ ఓంకార్ భూమి,భుక్తి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం చట్ట సభల వెలుపల కూడా అనేక సమరశీల ప్రజా పోరాటాలు నిర్మాణం చేశారు అని పార్లమెంటు - పార్లమెంటేతర ఉద్యమాలు ఎలా నిర్మాణం చేయవచ్చో ఆచరించి నిర్మాణం చేసి చూపిన పీడిత జన నేత కామ్రేడ్ ఓంకార్ గారు అని ఆ మహోన్నత నేత శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ మే 12 న వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద నిర్మాణం అయిన వారి సంస్మరణ కోసం ఆసియా ఖండంలో లోనె అతి పెద్ద స్తూపం వద్ద ప్రారంభ సభ ఉంటుంది అని ఈ సభకు కవులు, కళాకారులు, వామపక్ష కమ్యూనిస్టు పార్టీ ల రాష్ట్ర నేతలు హాజరవుతున్నారని దీన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారుడికి దక్కిన అరుదైన గౌరవం

డాక్టరేట్ కు ఎంపికైన ఉద్యమకారుడు బత్తుల సోమయ్య

హైదరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా గొంతుక డెస్క్

బుధవారం హైదరాబాదులో రవీంద్రభారతిలో జరిగిన న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ. వారు నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడు ఖమ్మం జిల్లాకు చెందిన బత్తుల సోమన్నకు. అరుదైన గౌరవం. డాక్టర్ జోసెఫ్ పాలంగి చే. ప్రధానం చేయబడింది డాక్టరేట్ పొందిన సందర్భంగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి. చంద్రన్న ప్రసాద్. రాజేంద్రప్రసాద్.భోగి పద్మ. మచ్చ పద్మ. డోలక్.యాదగిరి. సోమన్న కుటుంబ సభ్యులు. బత్తుల పంకజ. కొండపర్తి సాంబశివరావు భవిత. పక్రుద్దీన్.రామస్వామి రాజేష్. వెంకటేశ్వర్లు అశోక్ సింగ్. తదితరులు పాల్గొన్నారు




## 10వ తరగతి ఫలితాలలో రాహుల్‌విజ్ఞాన్ ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పదవ తరగతి ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.హాజరైన విద్యార్థులు 59 మంది,ఉత్తీర్ణులైన విద్యార్థులు 59 మంది.కాగా మండలం లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల గా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నిలిచింది.మా విద్యార్థిని బిట్రగుంట.లాస్యలహరి 564 మార్కులు సాధించి మండలం లో ప్రధమ స్థానం పొందగా గోగినేని వెస్లీ 545 పొంది పాఠశాల ద్వితీయ స్థానం, జవ్వాది స్నేహ శ్రీ 543 తృతీయ స్థానం సాధించారు. 500కు పైగా మార్కులు 25 మంది సాధించారు.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి ఎన్ కుమార్,డాక్టర్ ప్రతిభ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వి.పి.సి శాస్త్రి, కొసరాజు హరిచరణ్, ప్రిన్సిపల్ వర్మ రాజు అభినందనలు తెలియజేశారు.


బి. లాస్యలహరి(564)


జి.వెస్లీ(545)


జె.స్నేహశ్రీ(543)

## 10వ తరగతి ప్రథమశ్రేణిలో పాసైన రామకృష్ణను

ఘనంగా సన్మానించిన రామకోటి రామరాజు

కష్టపడి చదువుతే విజయం ఎప్పటికైనా సాధించగలమని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవ సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు.10వ తరగతిలో ప్రథమశ్రేణిలో పాసైన రామకోటి రామరాజు పెద్ద కుమారుడు రామకృష్ణను బుధవారం నాడు శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు తల్లితండ్రులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏదీ లేదన్నారు. విజయానికి కారణమైన ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ అంబాదాసు, స్కూల్ ప్రిన్సిపాల్ రెహమత్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పదోతరగతి పాసైనా వారందరికీ ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు అశ్రీత ఎన్జీఓ ఉద్యమం

వనస్థలిపురం శ్రీ విఘ్నేశ్వరుని దేవాలయంలో మత పెద్దలతో అవగాహన కార్యక్రమం
నాగేష్ నాగరాజు నేతృత్వంలో అశ్రీత సంస్థ ప్రతినిధుల చైతన్య యాత్ర
ప్రజా గొంతుక /ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్:




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాల్యవివాహాలను నిర్మూలించేందుకు అశ్రీత ఎన్జీఓ చేపట్టిన చైతన్య కార్యక్రమాల్లో భాగంగా, వనస్థలిపురం శ్రీ విఘ్నేశ్వరుని దేవాలయం ప్రాంగణంలో మత పెద్దలతో కలిసి ప్రత్యేక అవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అశ్రీత ఎన్జీఓ ప్రతినిధులు విజయవంతంగా నిర్వహించారు. సంస్థకు చెందిన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేష్ నాగరాజు నేతృత్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ం"బాల్యంలో జరిగే వివాహాలు యువత ఆరోగ్యాన్ని, విద్యను ప్రభావితం చేస్తాయి. బాలికలు కనీసం 20 సంవత్సరాలు, బాలురు 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం జరగాలి. అప్పుడే వారు స్వయం నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదుగుతారు" అని తెలిపారు.అశ్రీత ఎన్జీఓ ప్రతినిధులు వివరిస్తూ"మత పెద్దల సహకారంతో ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా బాల్యవివాహాల రుగ్మతను సమూలంగా నిర్మూలించేందుకు మేము కృషి చేస్తున్నాం. ఇది సమాజంలో ధృఢమైన మార్పుకు దారితీయాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.కార్యక్రమానికి స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ మద్దతు తెలిపినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మత పెద్దలు ఎన్జీఓ సభ్యులను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మసీదుగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి శ్యామ్ సుందర్ రెడ్డి తనయుడు మర్రి వంశీధర్ రెడ్డి వివాహ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి తో కలిసి వధూ వరులను ఆశీర్వదించిన చౌటుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు,మహేష్ యాదవ్,శివ రెడ్డి,పిసాటి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సమ్మర్ క్యాంప్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 30:




మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపు ను ఏప్రిల్ 27 ఆదివారం నాడు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 60 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకుని తరగతులకు హాజరవుతున్నారు. రెండవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు తెలుగు మరియు ఇంగ్లీష్ లో చదవడం రాయడం నేర్పడంతో పాటుగా గణితంలో చతుర్విధ ప్రక్రియల పైన మెలకువలను నేర్పిస్తారు. అంతేకాకుండా శారీరక దారుఢ్యం కోసం వాలీబాల్, టెన్నికాయిట్, స్కిప్పింగ్ వంటి ఆటలను ఆడిస్తున్నారు. విద్యార్థులని సమూహాలుగా చేసి ఇంజనీరింగ్ కిట్లు, పజిల్స్, కలరింగ్ గేమ్స్ వంటి కృత్యాలతో బాల బాలికలలో ఉత్సాహాన్ని కలిగిస్తున్నారు. ప్రతి సంవత్సరము సమ్మర్ క్యాంపు నిర్వహణ వల్ల తమ పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, భవాని ఉత్సవ కమిటీ గ్రామంలో చేసే కార్యక్రమాలు చాలా బాగున్నాయని పిలుట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కమ్మరి నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పేద పిల్లలకి ఈ వేసవికాలంలో వివిధ రకాల నైపుణ్యాలను ఉచితంగా నేర్పిస్తామని, పాఠశాల పునః ప్రారంభమయ్యే వరకి తరగతులు నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుర్రాల ఆంజనేయులు , గ్రామ బిజెపి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,గుల్లయ గారి సుదర్శన్, సంద్ర ఆంజనేయులు, రాఘవులు, సంద్ర శ్రీశైలం, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో గద్వాల జిల్లా 32వ స్థానం నుంచి 26వ స్థానం:10.36 పెరుగుదలతోఉత్తమ ఫలితాలు

ప్రజా గొంతుక న్యూస్/జోగులాంబ గద్వాల్



పదవ తరగతి పరీక్షలో 91.74% ఉత్తీర్ణతతో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 26వ స్థానాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024%-%25 విద్యా సంవత్సరానికి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74% ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రవ్యాప్తంగా 26వ స్థానంని దక్కించుకుందని తెలిపారు.గత సంవత్సరం 81.38% ఉన్న ఉత్తీర్ణత ఈ సంవత్సరం 91.74%కి పెరిగి,ఏకంగా 10.36 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు.జిల్లాలో మొత్తం 7569 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,3759 మంది బాలురు, 3810 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.బాలురలో 89.49%, బాలికలలో 93.96% ఉత్తీర్ణత శాతం నమోదైందని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో,పాఠశాలల పర్యవేక్షణ,ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు,మౌలిక వసతుల అభివృద్ధి,హాజరు పెంపు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరడం ఒక మంచి అభివృద్ధి సూచికగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు కలసి చూపిన కృషి వల్లే ఈ ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింత కృషి చేసి విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో విజయ సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు...

# శ్రీ బర్మస్వామి, గణపతి,ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.



కొండమల్లేపల్లి మండలంలోని దంజిలాల్ తండా, చెన్నారం గ్రామంలో నిర్వహించిన శ్రీ బర్మస్వామి, గణపతి,ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరై, స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ బర్మస్వామి, గణపతి,ఆంజనేయ స్వామి వారిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జగన్, మాజీ సర్పంచ్ రామావత్ లలిత భీమ్సింగ్,నాయకులు రామావత్ కృష్ణా, రాము, ధన్జీ లాల్, మంగ్య , లక్ష్మణ్, రవి, కిషన్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ఎమ్మెల్యే అంటే అంత చులకన

ప్రొటో కాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి
ప్రజా గొంతుక ఏప్రిల్ 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఆదివాసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దమ్మపేట మండలం పూసుకుంట/కట్టుకూరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన భాగంగా మంగళవారం రోజు ఘోర అవమానం జరగటంపై ఆదివాసి సంఘాలు ఉలిక్కిపడ్డాయి.ఈ విషయంపై స్పందించిన ఆదివాసీ సంఘాలు స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా..లేరనుకున్నారా...అంటూ ఘాటు విమర్శలు కురిపించినప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయింది.మంత్రి తుమ్మల నాగేశ్వరావు అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కోరుకొంటున్నారు.సమర్ధించటంపై కూడా పలు విమర్శలు సమర్ధవంతంగా లేవంటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు.దమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో గతంలో తమిళ్ సై కొంతవరకు అభివృద్ధి చేసినప్పటికీ ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం పట్ల సుమారుగా 20 కిలోమీటర్లు అభివృద్ధికి నోచుకోలేకపోయింది గిరిజన అభివృద్ధి సంస్థ కొంత మేరకు పలు సంస్థల నుంచి వాహనాలు గాని ఇతర ఇతర లోన్లు ఇప్పించడం వంటివి ఉచ్చరించినప్పటికీ అటవీ ప్రాంతంలో నైపుణ్యం లేకుండా పోవాల్సి వచ్చింది.ఇదే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికీ స్థానిక సహచరుడికి తెలియపరచకుండా వచ్చి ఒక కార్యక్రమం బదులు వేరువేరు కార్యక్రమాలు కావాలనే తప్పు దోవ పట్టించడంపై అనుమానాల వర్షాం కురుస్తుంది.కనీస మర్యాద కూడా ఇవ్వనీ స్థానిక ఎమ్మెల్యేకు ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నది ఎందుకు...ఎవరి స్వలాభం కోసం..నిజంగా అధికారులే మరిచారా..లేక ఎవరైనా తప్పుదారి పట్టిస్తున్నారా..ఇలాంటివి మరెన్నో ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి బయటికి వస్తున్నాయి.ఈ విషయంపై స్పందించి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సమయపాలన సమయస్ఫూర్తిని స్పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి అన్ని సంఘాల కలుపుకొని ఉద్యమం చేపడతామని ఆదివాసి సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు,వాసం వెంకటేశ్వరావు,సోయం రామ్మూర్తి,కారం బొజ్జి,వాసం పోలయ్య,తాళ్ల దుర్గయ్య,సున్నం నాగేంద్రరావు,వాడే వీరస్వామి,సోయాం వీరభద్రం,బండారు సూర్యనారాయణ,కత్రం స్వామి,వంక బాబురావు,స్వయం ముత్యాలు,తాటి శ్రీను,తాటి వెంకటేశ్వర్లు,జక్కం శ్రీను మరియు గడ్డం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన..- జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...



గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం సద్దలోనిపల్లి, పాల్వాయి, మల్దకల్, గద్వాల మండలం కాకులారం,గుంటిపల్లి,చెనుగోనిపల్లి,గోనుపాడు, ధరూర్ మండలం జాంపల్లి, కేటిదొడ్డి మండలం మైలగడ్డ,కుచినేర్ల,యర్సన్ దొడ్డి, చింతలకుంట, గట్టు మండలం చమన్ ఖాన్ దొడ్డి, ఇందువాసి గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు... గద్వాల పట్టణంలోని పలు వార్డ్ లలో జరిగిన వివాహాలలో జెడ్పి మాజీ చైర్మన్ సరితమ్మ... పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో హాజరైన్నారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రీన్ గ్రోవ్ విద్యార్థులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలో గల క్వీన్స్ హైస్కూల్ ( గ్రీన్ గ్రో క్యాంపస్ ) విద్యార్థులు 2025 సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 50% పైగా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి మండల స్థాయిలో ప్రథమంగా నిలిచారు,ఎ1 గ్రేడ్లు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రీన్ గ్రోవ్ పాఠశాల100% ఉత్తీర్ణత సాధిస్తూ ఈ సంవత్సరం కూడా ఆ విజయాన్ని అందుకున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు.విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు చక్కటి ఐఐటీ ఫౌండేషన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ విద్యార్థుల భవితకు పునాది వేస్తున్నామని తెలియజేశారు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మహాత్మ బసవేశ్వర జయంతి సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట కొండపై గల శ్రీమహాత్మ బసవేశ్వర 882 వ జయంతి వేడుకలు బుధవారం శ్రీ వీరశైవ లింగాయత్ సమాజం జగద్గిరిగుట్ట ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ లు హాజరై మహాత్మా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయాత్ సమాజం గౌరవ అధ్యక్షులు డి శంకర్,అధ్యక్షులు కోనాపురం మల్లికార్జున్, సెక్రటరీ ఇమ్మడి వీరేశం, ట్రెజరర్ గాండ్ల విజయకుమార్, వీరశైవ లింగాయత్ కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రమాదకరంగా విద్యుత్ లైన్లు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మున్సిపాలిటీ పరిధిలోగల నాలుగోవ వార్డు ఇల్లెందులపాడు గ్రామం ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం. అలాగే విద్యుత్తు లైన్లో కూడా డాబాలు ఎక్కితే పిల్లలకు చేతికి అందే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయి ఇట్టి విషయంపై విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు లైన్లను మరియు స్తంభాలను సరి చేయవలసిందిగా గ్రామ ప్రజలు కోరుచున్నారు.






# అమ్మ ఫౌండేషన్ బోడుప్పల్ మున్సిపల్ వికలాంగుల సంక్షేమ సంఘం రాజా మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదర్శ వివాహం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రీమతి దానగళ్ళ అనిత యాదగిరి
మేడిపల్లి మండలంఎ30 ఏప్రిల్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ లోనీ రాజీవ్ నగర్ కమిటీ హాల్ గణేష్ మండపంలో జరిగిన అమ్మ ప్రేమ ఫౌండేషన్/ బోడుప్పల్ వికలాంగుల సంక్షేమ సంఘం, రాజా మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు ఆదర్శ వివాహాలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ దానగళ్ళ అనిత యాదగిరి , 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేశ్ యాదవ్13వ డివిజన్ అధ్యక్షులు గోపు రాములు ,రాజీవ్ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు నానాజీ ,డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్ ,ప్రధాన కార్యదర్శి అమరేందర్, రాజగోపాల్, సతీష్, సంతోష్, అజిత్, నాగేందర్, రాజీవ్ నగర్ యూత్ అధ్యక్షులు గడ్డి రమేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది... డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ అధ్యక్షుడుచిప్పల శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాంగుల వివాహానికి గణేష్ మండపాన్ని ఇచ్చి పూర్తిగా సహకరించిన దానగళ్ళ యాదగిరి దివ్యాంగుల సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది....

# కార్మిక సోదరి సోదరులకు మేడే శుభాకాంక్షలు...

అమీర్అలీ ఫౌండేషన్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్:30




వివిధ రంగాలలో పనిచేసే కార్మికులకు మే.డే శుభాకాంక్షలు ఒక పెయింటర్ కార్మికుడిగా నాకు ఉన్న కొద్దిపాటి అనుభవం తో నా తోటి కార్మిక సోదరులకు ఒక విన్నపం తాపీమేస్త్రీ ఎలక్ట్రానిక్ ప్లంబర్ కార్పెంటర్ పెయింటర్ వివిధ రంగాలలో పనిచేసే రోజువారి కూలి పని చేసే కార్మికులు పని చేసే చోట తగిన భద్రత తీసుకోవాలి మీ భద్రత కొరకు గవర్నమెంట్ నుంచి అందించేలేబర్ ఇన్సూరెన్స్ కార్డ్ తప్పక తీసుకోవాలిమీ శ్రేయస్సు కోరే యూనియన్ సంఘం లో సభ్యత్వం తీసుకోండి పనిచేసిన డబ్బులు నుండి కొంత పొదుపు చేయడం వల్ల పనిలేని సందర్భంలో డబ్బులు అసరా అవుతాయి మనం కష్టపడేది మన కుటుంబం కోసంపని దగ్గర మనం అజాగ్రత్తగా ఉండి ఏదైన అనుకొని ప్రమాదం జరిగితే మన కుటుంబ సభ్యులకు తీరని దుఖం మిగులుతుంది శ్రమ మన ఆయుధం కావాలి కార్మిక ఐకమత్యం వర్ధిల్లాలి ప్రతి ఒక కార్మిక సోదరి సోదరులకు అమీర్అలీ ఫౌండేషన్ తరుపున పేరు పేరున మే డే శుభాకాంక్షలు

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రతి ఇంటి ఆనందంలో భాగస్వామి ౹ ప్రజలతో మమేకమైన రాజేంద్రనగర్ నియోజకవర్గం నేత

ప్రజా గొంతుక / ప్రత్యేక ప్రతినిధి, శంషాబాద్:

శంషాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వివాహాలు, గృహప్రవేశాలు, అక్షరాభ్యాసాలు వంటి అనేక శుభకార్యాల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. ప్రజల ఆహ్వానాన్ని స్వీకరించి, ఆయా కుటుంబాలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆయన, ప్రతి ఇంటి సంతోషంలో భాగస్వామిగా నిలిచారు. సాధారణ ప్రజల మధ్య మమేకమవుతూ, మర్యాదలు నిర్వహించడం ద్వారా ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల మద్దతు, ఆదరణే నాకు శక్తి. ప్రతి ఒక్కరి ఆనందంలో నేను భాగస్వామిగా ఉండాలని భావిస్తాను. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పనిచేయడం నా బాధ్యత," అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, నాయకులు కోలన్ మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు విటల్ గౌడ్, అలాగే పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న ప్రకాష్ గౌడ్‌కి, స్థానికులకు మరింత చేరువవుతున్న ప్రజానేతగా గుర్తింపు లభిస్తోంది. శుభకార్యాల్లో ఆయనను ఆహ్వానిస్తూ ప్రజలు చూపిన ఆత్మీయత కనిపించేలా, ఆయన హాజరైన ప్రతి ఇంట్లో ఆనంద వాతావరణం నెలకొంది.



# వంద శాతం ఫలితాలు సాధించిన లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాల

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌతుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో 9 మంది విద్యార్థులు పరీక్ష రాసి 100% ఫలితాలు సాధించారని పాఠశాల హెచ్ఎం కూరెళ్ల శ్రీనివాస్ తెలియజేశారు.పాఠశాల విద్యార్థిని "బట్టు అనూష" 503 మార్కులు సాధించి చౌటుప్పల్ మండలం లో మంచి స్థానంలో నిలిచిందని అన్నారు. వారికి ప్రత్యేకంగా అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. లింగోజిగూడెం పాఠశాలలోని 100% ఫలితాలను సాధించినటువంటి విద్యార్థులను గ్రామ ప్రజలు యువకులు వివిధ రాజకీయ పార్టీలు వారు అందరు కూడా అభినందించారు. విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కృషి ని గ్రామ ప్రజలు వివిధ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమం లో టిచర్స్ మాధవ రెడ్డి అరుణ,పురుషోత్తమ చారి,విజయలక్ష్మి,రమేష్ రెడ్డి, బండి అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు

# చెయ్యని తప్పుకు మంగమ్మను బలి పశువునుచేస్తే ఊరుకోం. గుర్రాల దుర్గాభవాని


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దళిత మహిళా ఉద్యోగిని పై భద్రాచలం టెంపుల్ ఈవో కక్ష్య పూరిత వైఖరి మార్చుకోవాలితక్షణమే మంగమ్మని ఉద్యోగంలోకి తీసుకోవాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏప్రిల్ అన్యం పుణ్యం తెలవని మంగమ్మాను చెయ్యని తప్పుకు బలి పశు వును చెయ్యొద్దనీ అలా చేస్తే చూస్తూ ఊరుకోమని దళిత మహిళా ఉద్యోగిని పై భద్రాచలం టెంపుల్ ఈవో వైఖరి మార్చుకోవాలనీతక్షణమే మంగమ్మని ఉద్యోగంలోకి తీసుకోవాలనీ బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చిన పార్టీ నాయకులతో సంఘ పెద్దలతో ఈవో దురుసుగా మాట్లాడటం సరైనది కాదని అన్నారు. సాటి మహిళా అయి ఉండి ఒంటరి మహిళలు ఈ సమాజంలో పడే కష్టాలను ఈవో గారు గుర్తించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు తక్షణమే మంగమ్మ ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆ కుటుంబానికి అండగా ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు లేనియెడల నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మోసం చేస్తున్నారు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గం బోనకల్ మండలం కేంద్రంలోని వైసిపి మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆనాడు రెండు ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రిగా చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కులం చూడలే మతం చూడలే రాజకీయాలు చూడలేదు ప్రతి ఒక్కరికి అర్హత కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టుకుంటానని ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసినారు.అధికారంలోకి రాకముందు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని చెప్పి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి కమిటీ కమిటీ చెప్పిన వారికి ఇల్లు మంజూరు చేయడమంటే చాలా బాధాకరమైన విషయం అని ఈ కాంగ్రెస్ పార్టీ ఒక పార్టీతోనే గెలవలేదని సిపిఐ తెలుగుదేశం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జేఏసీ పార్టీలతో పొత్తు పెట్టుకొని ఇవాళ మీరు కమిటీలు వేస్తున్నారు అంటే ఆనాడే మీరు వెనకాల ప్రచారంలో మేము గెలిచిన తర్వాత ఇందిరమ్మ కమిటీలు వేస్తామని చెప్పి ఉంటే ఈ ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఉండే వారిని గెలిచిన తర్వాత ఈ కమిటీని ఏర్పాటు చేసి గ్రామాలలో అర్హత కలిగి ఉన్న కుటుంబాల వారిని అన్యాయం చేస్తూ ఉన్నారని అదేవిధంగా రేపు ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ వారు కమిటీలు వేసుకొని పేద ప్రజల నోట్లో మన్ను కొడుతున్నారని ఇలాంటివి సరికాదని వైయస్సార్ వారసులమని చెప్పుకుంటే నాయకులకు ఇలా చేయటం చాలా బాధాకరమని అర్హత కలిగిన ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరు న్యాయం చేకూర్చాలని వైసిపి పార్టీ నాయకులు కోరుచున్నారు.

# పదవ తరగతిలో గద్వాల జిల్లా 32వ నుంచి 26వ స్థానం: 10.36% పెరుగుదలతో ఉత్తమ ఫలితం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక):



పదవ తరగతి పరీక్షల్లో 91.74% ఉత్తీర్ణతతో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 26వ స్థానాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024%-%25 విద్యా సంవత్సరానికి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74% ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రవ్యాప్తంగా 26వ స్థానంని దక్కించుకుందని తెలిపారు.గత సంవత్సరం 81.38% ఉన్న ఉత్తీర్ణత ఈ సంవత్సరం 91.74%కి పెరిగి,ఏకంగా 10.36 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు.జిల్లాలో మొత్తం 7569 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,3759 మంది బాలురు, 3810 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.బాలురలో 89.49%, బాలికలలో 93.96% ఉత్తీర్ణత శాతం నమోదైందని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో,పాఠశాలల పర్యవేక్షణ,ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు,మౌలిక వసతుల అభివృద్ధి,హాజరు పెంపు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరడం ఒక మంచి అభివృద్ధి సూచికగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు కలసి చూపిన కృషి వల్లే ఈ ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింత కృషి చేసి విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో విజయ సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.



# పది ఫలితాల్లో వందకు వంద ఫలితాలు సాధించిన లక్కారం ఆదర్శ పాఠశాల

-విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ అజారయ్య

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన 2024 -25 విద్యా సంవత్సరం పది ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రం,లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల పది ఫలితాల్లో100% ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించింది.గంగ చౌదరి 538/600, కొండెం ఐశ్వర్య 537/600, బొల్లమోని సిరి 535/600 ,అర్ రుచిత 535 మార్కులను విద్యార్థినీలు సాధించినట్లు ఆదర్శ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ అజారయ్య తెలిపారు.మొత్తం 78 మంది విద్యార్థులు10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఆజారయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



# మేడే కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు విజయవంతం చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు బుధవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో హుజూర్ నగర్ భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ మే 1న జరగబోయే మేడే కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు అందరూ పాల్గొనాలని అలాగే మొదటి జెండా టౌన్ హాల్ వద్దా రెండవది కూలీల అడ్డా వద్ద మూడవది అడ్డ రోడ్డు నందు ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులందరూ అత్యధికంగా పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షేక్ సైదా కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బంకా శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వినాయక రావు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి సెంటర్లు సందర్శించిన వ్యవసాయ సంచాలకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ్ చంద్ర మధిర మండలములో గల మడుపల్లి ఐ కే పీ సెంటర్లు సందర్శించి రైతులు పండించిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులతో మాట్లాడుతూ తేమశాతం 17% లోపు ఉండాలని మరియు ఇతర నాణ్యత ప్రమాణాలను( ఎఫ్ ఎ క్యూ) పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని రైతులకు వివరించడం జరిగింది. గ్రేడ్ ఏ (సన్న రకం) - .2320/-కామన్ (దొడ్డు రకం)- .2300/-మరియు సన్నారకానికి తెలంగాణ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో అమృత మడుపల్లి మరియు మధిర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పెళ్లిళ్లకు ఆర్థిక సాయం మానవతా దృక్పథంతో అభిమన్యు రెడ్డి దంపతులకు అండగా

పిల్లిగుండ్ల తాండా %-% కుచ్చర్కాల్ %-% నాన్ చెరువు తండాల్లో ఉదారంగా ఆదుకుంటున్న యువ నాయకుడు

ప్రజా గొంతుక /ప్రత్యేక ప్రతినిధి, రాజాపూర్:



రాజాపూర్ మండల పరిధిలోని పలు తండాలలో ఆడబిడ్డల పెళ్లి శుభసందర్భాలకూ ఆర్థిక సహాయం అందిస్తూ బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మూడు గ్రామాల్లో జరిగిన వివాహాలకు ఒక్కొక్కటికి రూ.10,000/- చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేసి, స్థానికుల ప్రశంసలు పొందారు.పిల్లిగుండ్ల తాండాలో సాయిప్రియ వివాహానికి సహాయంజటావత్ హాథిరామ్ కుమార్తె సాయి ప్రియ వివాహానికి, అభిమన్యు రెడ్డి రూ.10,000/- సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రఘునందన్, రాంగోపాల్, మున్నా, బలరాం, హిరలాల్, మాంజ్యనాయక్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.కుచ్చర్కాల్లో జీవిత వివాహానికి ఆర్థిక తోడ్పాటుఅంతరాం చెనయ్య కుమార్తె జీవిత వివాహానికీ అభిమన్యు రెడ్డి రూ.10,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కరూర్ చెన్నయ్య, అలీ నర్సిములు, బంద్రా యాదయ్య, మిద్దె గోపాల్, భాస్కర్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.నాన్ చెరువు తండాలో రాజేశ్వరి వివాహానికి ఉత్సాహభరిత సహాయం,జటావత్ వెంకట్ కుమార్తె రాజేశ్వరి వివాహానికి కూడా రూ.10,000/- ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి, ప్రతి గ్రామంలో ప్రేమాభిమానాలు చూరగొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఇదిగానిపల్లి మాజీ ఎంపీటీసీ వెంకట్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, జగన్ నాయక్, శంకర్ నాయక్, రోడ్డ రమేష్, దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.సేవే ధ్యేయం %-% యువతకు ఆదర్శం"అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండటమే నా లక్ష్యం. ఇది పార్టీ విలువల్ని నడిపించే మార్గం" అని అభిమన్యు రెడ్డి అన్నారు. గ్రామస్థులు అభిమన్యు రెడ్డిని ప్రశంసిస్తూ, "ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.





# నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ నుండి కాలేజీ వరకు బస్సు సౌకర్యం కల్పించండి.

- బస్సు సౌకర్యం లేకనే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు

బి.ఆర్.ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక):

అందరికి నమస్కారములు. ఎప్పటి నుంచో బి.ఎస్. నర్సింగ్ విద్యార్థులు తమ చదువుల కొరకు హాస్టల్ నుండి కాలేజీ వరకు బస్సు సౌకర్యం కల్పించమని డిపో మేనేజర్ గారిని కలవడం జరిగింది. సౌకర్యం కల్పించారు కానీ సరైన సమయానికి బస్సులు రాకపోవడం వలన విద్యార్థులు ఎండలో ఇబ్బంది పడుతూ తమ ప్రాణాలను చేతిలో పెట్టుకొని నడుచుకుంటూ ప్రమాదాలకు గురి కావడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం మరియు డిపో మేనేజర్ గారు మేల్కొని సమయానికి బస్సులు నడిపి పిల్లల ప్రాణులు కాపాడి వాళ్ళ చదువులకు సహకరించగలరని కోరుచున్నాను... ప్రభుత్వం మరియు డిపో మేనేజరు సమయానికి వీరికి అన్ని అందుబాటులో ఉంచి ఉంటే ఈరోజు మహేశ్వరి మరియు మనిషాశ్రీ మొక్క ప్రణాలు పోయేటివి కావుఅని యస్. పి.ప్రవీణ్ అన్నారు.









# ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్:పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చౌటుప్పల్ మండలంలో మొదటి స్థానం,రెండవ స్థానం అన్ని సబ్జెక్ట్ లో ఏ1 576,575 మార్కులు సాధించిన ఆర్ల మనోజ్, కోలను శివాని లకు పాఠశాల ఒక్కొక్కరికి అందించిన 25000/- చెక్కును పాఠశాల తరఫున చౌటుప్పల్ మాజీ మునిసిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అందించారు.ట్రినిటీ పాఠశాల విద్యార్థులు మండలంలో 1,2,3,4,5 స్థానాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల చైర్మన్ కేవీటీ కృష్ణారావు మరియు ప్రిన్సిపాల్ %c% డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శాలువాలతో అభినందించారు.

# బసవేశ్వరుడు జయంతి సందర్భంగా నివాళులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక):సంఘసంస్కర్త, సామాజికవేత్త సహజ సమ సమాజ ఏర్పాటుకు కన్నద సమాజాన్ని ఒప్పించి మెప్పించి కులరహిత సమాజం కోసం పరితపించి 900 సంవత్సరాల క్రితమే సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి మనిషికి కులం లేదని మతం లేదని మానవత్వమే గొప్పదని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ శ్రీ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులువి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య.




# పది ఫలితాలలో వివేకవర్ధిని ప్రభంజనం




ప్రజా గొంతుక /కీసముద్రం /ఏప్రిల్ /30బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఎంది.రిజ్వానా 581, బి.తేజస్విని 580, బి.రోహిణి 578, ఎస్.హర్షిత 578, ఏం.లాస్య 575 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# గాయాలతో చికిత్స పొందుతున్న విద్యార్థిని...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా గొంతుక): గద్వాల ఏరియా ఆసుపత్రిలో నిన్న సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ రోడ్డు సమీపంలో విద్యార్థుల పై ఎర్రవల్లి నుండి వస్తున్న బొలెరో వాహనం ఢీ కొనడంతో కొంత మంది గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి వారికి మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని కోరిన బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి.ఈ సందర్భంగా డీకే స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.. ఐ సి యు లో ఏ సి పనిచేయడం లేదని తాత్కాలిక ఫ్యాన్లు ఐసీయూ ఉంచారని అన్నారు.. వెంటనే ఐసీయూ లో ఏసీలు బాగు చేయం చాలని రోగులకు అన్ని విధాలుగా మెరుగైన వైద్యం అందించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ,రాష్ట్ర కౌన్సిలింగ్మెంబర్అక్కలరమాదేవి,అసెంబ్లీ పోటీ చేసిన బలిగేరా అభ్యర్థి శివారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు,బిజెపి నాయకులు చిత్తారి కిరణ్, దేవదాసు,నరసింహ శెట్టి,తరుణ్ తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామానికి చెందిన గజ్జల వసంతరావు వరలక్ష్మి దంపతులు కుమారుడు అరవింద్ కావ్యా ల వివాహ వేడుక హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాజీ జడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ఏడుకొండల అప్పారావు తదితరులు పాల్గొని ఆశీర్వదించడం జరిగిందితదుపరి మధిర మండలం తొర్లపాడు గ్రామానికి చెందిన కాశీబోయిన శేషు కుమార్ అరుణ దంపతుల కుమార్తె వాసంతి సాంబశివారెడ్డి వివాహ ప్రతానం కార్యక్రమము కు హాజరై చిరంజీవి వాసంతిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులుతదనంతరం తొండల గోపురం గ్రామానికి చెందిన పుల్లూరి జమలయ్య నాగమణి దంపతుల కుమారుడు మురళి అనుష ల కుమారుని అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై చిరంజీవిని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేబోలు కృష్ణ బొబ్బిల వీర వెంకయ్య వాసిరెడ్డి రవికుమార్ కాశీబోయిన శ్రీనివాసరావు కాశీబోయిన లక్ష్మణ్ బాబు కాశీబోయిన నరసింహారావు కాశీ బోయిన రామకృష్ణ మామిళ్ల నరేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో దెందుకూరు హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం దెందుకూరు హైస్కూల్లో 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో 42 మంది విద్యార్థులకు 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఈ పాఠశాలందు మొత్తం 42మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు.ఇంగ్లీష్ మీడియం లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. ఇంగ్లీష్ మీడియంలో మొత్తం 27 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా, అందరూ పాసయ్యారు. తెలుగు మీడియంలో మొత్తం 15 మంది పరీక్షలు వ్రాయగా వీరిలో 13 మంది పాసయ్యారు.ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని దోర్నాల భవితకు 600 మార్కులకు గాను 538 సాధించి పాఠశాలలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచారు. అదేవిధంగా వడిత్య భార్గవి 600 మార్కులకు గాను 535 సాధించి పాఠశాలలో ద్వితీయ స్థానం నిలిచింది.వగిడిపల్లి హారిక 600 మార్కులకు గాను 524 మార్కులు సాధించి పాఠశాలలో తృతీయ స్థానం నిలిచింది నాలుగవ స్థానం దొంగర యశ్వంత్ కుమార్ 600,మార్కులకు గాను 517 మార్కులు సాధించారు.ఇంతటి ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వర వారిని అభినందించారు.

# కోరపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రభంజనం



ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి ) రాజు యాదవ్పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జమ్మికుంట మండలం లోని ప్రభుత్వ పాఠశాలలు అన్ని చక్కటి విజయాన్ని అందించారు.మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 360 మంది పరీక్షలకు హాజరుకాగా, 345 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 95.84% సాధించడం అద్భుతమైన విజయం, కోరపల్లికి చెందిన విద్యార్థిని గిరవేనా స్పందన 600 మార్కులకు 557 మార్కులు సాధించి, మండల టాపర్గా విజయజం సాధించిది. బాలురు జమ్మికుంటకి చెందిన ఆశ్లేష అనే విద్యార్థి 546 మార్కులతో ద్వితీయ స్థానం పొందాడు.ఈ విజయానికి చిహ్నంగా మండలంలోని 5 ప్రభుత్వ పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించడం అద్భుతమైన విశేషం. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల లా హెచ్ఎం లు సమ్మయ్య, సదానందం, వేణుగోపాల్, అంజుమ్, పద్మ, సుప్రియ వీరిని అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మంథెన హేమలత మాట్లాడుతూ, "రానున్న రోజుల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు మరింత కృషి చేస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి సిబ్బంది, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# సవారమ్మ గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొన్న...

ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా గొంతుక న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలంలోని మేకలసోంపల్లి గ్రామంలో సవారమ్మ అవ్వ దేవర ఉత్సవాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ము ఖ్యఅ తిథిగా హాజరై గ్రామదేవతలను దర్శించుకున్నారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కళ్ళల్లో కన్నీరు మిగిల్చిన అకాల వర్షాలు.

## తడిసిన ధాన్యాన్ని చూపిస్తూ అన్నదాతల ఆవేదన

## ధాన్యం కొనేవాళ్ళు లేక అల్లాడుతున్న రైతన్నా.



తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్ రైతన్న కళ్ళల్లో కన్నీరు మిగిల్చింది అకాల వర్షం. ఖమ్మం జిల్లా లో బుధవారం కురిసిన అకాల వర్షం కారణంగా ఐకెపి సెంటర్లో అమ్మకానికి సిద్ధం చేసి ఆరబెట్టిన ధాన్యం వానపాలైంది. అయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం అకాల వర్షాలు కురిశాయి ఐకెపి సెంటర్లలో సుమారుగా రెండువేల ఎకరాల నిలువచేసిన వారి



ధాన్యం వర్షం కారణంగా తడిసి ముద్దయినట్లు రైతులు తెలుపుతున్నారు.. ఐకెపి సెంటర్లు ప్రారంభించి ఇప్పటికీ 15 రోజులు అవుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా. ఉంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటి వరకూ ధాన్యం తడవకుండా ఉండడం కోసం అధికారులు ఎలాంటి పట్టాలు పంపిణీ చేయలేదు చెప్తున్నారు. దళారులకు దాన్య అమ్ముదామంటే దళారులు నిలువుది దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వాలు దాన్య కొంటారు అని ఆశతో ఎదురు చూస్తుంటే .అకాల వర్షాలు కారణం గా ధాన్యం మొత్తం తడిసి పోయినట్లు రైతులు తెలుపుతున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వాలు. త్వరగా ధాన్యాన్ని కొనాలని తడిసిన వడ్లని కూడా ప్రభుత్వాలు కొని రైతులను ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు..

# గురుదేవ్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో పదవ శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాలయం.గురుదేవ్ విద్యాలయం చర్ల నందు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 53 మంది విద్యార్థులకు గాను 53 మంది ఉత్తీర్ణులవడమే గాక అందరూ మొదటి క్లాస్ లోపాసవ్వడం అనేది అరుదైన ఘనత అనే చెప్పాలి. చిరంజీవి చెన్న.దేవి భవ్యశ్రీ 600 మార్కులకు గాను 557 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ,చిరంజీవి



కంచర్ల.అమృత 541 మార్కులతో ద్వితీయ స్థానంలో, చిరంజీవి కరుకు. ఉదయశ్రీ 533 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 12 మంది. 400కి పైగా మార్కులు సాధించిన వారు 39 మంది విద్యార్థులు. 360కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఇద్దరు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడంలో కృషి చేసిన పదవ తరగతి ఉపాధ్యాయులను,తమ అకుంఠిత దీక్షతో శ్రమించి ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం తమ సహకారాన్ని, తోడ్పాటును అందించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాస్.ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పది ఫలితాల్లో విద్యాభారతి విద్యార్థుల ప్రభంజనం




ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 30)సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి ఉత్తమ స్థానం లో నిలిచారు.పాఠశాల కరస్పాండెంట్ సంద్యాల నరేందర్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ పరీక్ష ఫలితాలలో మొదటి స్థానంలో వంశిక శ్రీ హరిణి – 580 మార్కులు రెండవ స్థానంలో మణి కర్ణిక – 568 మార్కులు సాధించగా 500 మార్కులకు పైగా ఏడుగురు విద్యార్థులు సాధించారు.విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు అభినందించారు.



## పది ఫలితాల్లో నారాయణ స్కూల్ ప్రభంజనం


ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 30)సూర్యాపేట: బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో నారాయణ ఒలింపియాడ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు నారాయణ హై స్కూల్ ఏజీఎం జి, రమేష్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని 65 ఫీట్ రోడ్ లోని నారాయణ హై స్కూల్లో బుధవారం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. టి, అక్షయ్600 గాను 580, కె, రిషిత 580, ఆశ్రిత లక్ష్మి 579, 570 కి పైగా ఆరుగురు, 560 కి పైగా 14 మంది, 550 కి పైగా 21 మంది, 530 కి పైగా 41 మంది, 500కు పైగా 56 మంది, సగటున 535 మార్కులు, మా స్కూల్ విద్యార్థి, విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్స్ పుష్పలత, శ్వేత, ఏడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి



ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 30 /జమ్మికుంట ప్రతినిధి / రాజు యాదవ్ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని జమ్మికుంట మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అసలైన నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ఇండ్లు కేటాయించాలని ఆర్డీవోకి కోరడం జరిగింది అన్నారు.. హుజూరాబాద్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం సర్వే నిర్వహించి, నిరుపేద కుటుంబాలకు ఇండ్లను, కేటాయించాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని, గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు, హుజురాబాద్ నియోజకవర్గం లో నిర్మించినప్పటికీ కూడా, వాటి పంపిణీ జరగలేదని ఈ సందర్భంగా తెలియజేసారు.గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టినటువంటి డబల్ బెడ్రూములు నిరుపయోగంగా ఉంటున్నాయని, వారు సూచించారు. దీని మూలంగా నిరుపేద కుటుంబాలు కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తూ, అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారికి సందర్భంగా వాపోయారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవక తవకలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదని వారు సందర్భంగా పేర్కొన్నారు. అధికారులు పారదర్శకత వ్యవహరించాలని వారు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరగా వివిధ గ్రామాలలో ప్రారంభించాలని ఆర్డీవోను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాంశని శశిధర్, రాజమౌళి,రాజు, పాల్గొన్నారు.

## "రుచి టిఫిన్స్ , స్నాక్స్" ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పరీక్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "రుచి టిఫిన్స్ & స్నాక్స్" టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఫిన్ సెంటర్ యాజమానులు అప్పారావు, వెంకటేశ్వర్లు రావు, వెంకట్ రావు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, హరి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నేతృత్వంలో అభినందనీయం సేవా కార్యక్రమం




ప్రజా గొంతుక / శంషాబాద్:రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో, లిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డా. రామ్ రాజ్ పర్యవేక్షణలో బిగ్ టీవీ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల కోసం నిర్వహించడం విశేషంగా నిలిచింది.గ్రామంలోని వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, గుండె సంబంధిత వ్యాధులు, బ్లడ్ షుగర్ వంటి జీవనశైలి సమస్యలపై పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈసందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ–"రాజకీయ నాయకులు కేవలం రాజకీయాలకు పరిమితం కాకుండా, గ్రామాభివృద్ధికి మరియు ప్రజా ఆరోగ్యానికి కృషి చేయాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న తత్వంతో ప్రతి గ్రామంలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించాలి" అని పేర్కొన్నారు.అలాగే, ఈ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ రామ్ రాజ్ గారికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రామ్ రాజ్ మాట్లాడుతూ"ప్రతి గ్రామానికి ప్రాథమిక వైద్య సదుపాయాలు చేరేలా లిమ్స్ హాస్పిటల్ తరపున మా సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్కూడ గ్రామ ఎంపీటీసీ అశోక్ కుమార్, పార్టీ ప్రెసిడెంట్ సిఎచ్ శేఖర్, గడ్డం మల్లేష్ యాదవ్, బంగారం కుమార్, టీ కుమార్ గౌడ్, రాకేష్, సంజు, జగదీష్ యాదవ్, వినోద్ కుమార్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేదలకు అన్యాయం చేశారంటూ ఆందోళన




తిరుమలయపాలెం ప్రజా గొంతుక న్యూస్కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు కానీ ఆ మాట తంగలో తొక్కారు కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వారికే ఇండ్లు వచ్చాయని అసలైన లబ్ధిదారులకు ఇల్లు రాలేదని తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిజమైన లబ్ధిదారులు బుధవారం గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేశారు లబ్ధిదారులకు అండగా న్యూ డెమోక్రసీ పార్టీ నిలిచింది . ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూకాంగ్రెస్ కమిటీలనే, ఇందిరమ్మ కమిటీలుగా మార్చారంటూ ఆరోపణలు చేశారు పూరి గుడిసెలు ఉన్నవాళ్లు అర్హులు కానప్పుడు, ఇండ్లుండి, వ్యవసాయ భూమి ఉన్నవాళ్లు అర్హులు ఎలా అవుతారు అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారుఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ దొరలు చెప్పిందే వేదముగా మరిందని అన్నారుప్రభుత్వ అధికారులు చేతులెత్తేసి మాకు సంబంధం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పడం లబ్ధిదారులకు మరియు గ్రామానికి చాలా బాధాకరంగా ఉందని ఇందిరమ్మ, కమిటీలను తక్షణమే రద్దు చేయాలి.! నిజమైన లబ్ధిదారులను గుర్తించాలి. రీ సర్వే చేసి గ్రామంలో ఉన్న నిరుపేదలకు సెంట్ జాగా ఉండటానికి గూడు లేని వారికి ఇండ్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఇండ్లు రాని జాబితాలో ఎస్సీ దళిత కుటుంబాలే, ఎక్కువ. ఉన్నారని ఈరోజుబచ్చోడు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఇండ్లు రాణి లబ్ధిదారులు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది నిజమైన లబ్ధిదారులు దారుమల్ల రాణి నందిపాటి రేణుక గొర్రెపాటి కుమారి సందిపాటి ప్రశాంతి జిల్లా నాగమణి గొర్రెపాటి స్వరూప గొర్రెపాటి సుకన్య నందిపాటి విజయ గొర్రెపాటి భవాని తదితరులు పాల్గొన్నారు,

## కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### తాసిల్దార్ జి రమేష్ బాబు,, పట్టణ సీఐ వరగంటి రవి..




ప్రజా గొంతుక న్యూస్ / ఏప్రిల్ 30 జమ్మికుంట ప్రతినిధి/రాజు యాదవ్జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల 8వ వార్డులోని సర్వే నంబర్ 793/డి/2, 793/బి లో గల స్మశాన వాటిక దారి స్థలము కబ్జా విషయమై సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. రెవెన్యూ మరియు పోలీసులు హామీతో దీక్ష విరమణ చేసారు. సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ, పోచేటి రామస్వామి, కొండ్లె పాపయ్య, మంద సాంబయ్య, పరిమెల కిషోర్, మరియు వివిధ సామాజిక, ఉద్యమ, కుల సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సిలివేరు శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఎం.పీ.ఆర్ గార్డెన్ సమీపాన ఉన్న హిందూ స్మశాన వాటికకు సంబంధించి ప్రజా ప్రయోజనార్థం ఉపయోగించే లక్షలాది రూపాయల విలువైన దారిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసిన స్థలాన్ని కాపాడే ప్రయత్నంలో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా, సంబంధిత సమస్య విషయంలో ఎలాంటి చర్యలు లేనందున, ఈనాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు.ఇట్టి దీక్ష విషయమై జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం స్థానిక తహసిల్దార్ జి. రమేష్ బాబు మరియు స్థానిక పట్టణ సి.ఐ వరంగంటి రవి లు తమ సిబ్బందితో దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సంబంధిత సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ దీక్షను విరమింప చేయటం జరిగిందన్నారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు నిర్ణిత సమయంలో కబ్జాదారుల నుండి దారి స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటూ ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సంబంధిత కబ్జాదారులపై, చట్టపరమైన చర్యలు చేపట్టని లేని యెడల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ దీక్షకు పూనుకోవటం జరుగుతుందని తెలియజేసారు.

## విద్యార్థిని విద్యార్థులను సన్మానించిన గ్రామ పెద్దలు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన గవర్నమెంట్ మరియు వివిధ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది వారి వివరాలు మరీదు ప్రణీత %/% వీరబాబు 554 మార్కులు సెంట్ ఫ్రాన్స్ హై స్కూల్ మధిర, మరీదు మోహన్ సాయి %/% 545 న్యూ వేరా హై స్కూల్ ఖమ్మం ఎస్.కె నజీరిన %/% దాదాసాహెబ్ 482 కూరాకుల వెంకయ్య మెమోరియల్ హై స్కూల్ ఆళ్లపాడు వివిధ స్కూళ్లలో అత్యధిక మార్కులు సాధించి గ్రామానికి స్కూలుకి మంచి పేరు తీసుకువచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులను మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగ రాములు, బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు, టిడిపి నాయకుడు మరీదు బరకయ్య మైనారిటీ సెల్ నాయకులు షేక్ నాగుల్ మీరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్ఫంగుల సతీష్ మల్లాది లింగయ్య మంద కృష్ణ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొని భవిష్యత్తులో కూడా మంచిగా చదువుకొని గ్రామానికి మీరు చదువుకునే స్కూల్ కి కాలేజీ కి మంచి పేరు తీసుకురావాలని పిల్లల్ని అభినందించడం జరిగింది

## విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 30 కొండమల్లేపల్లి.కొండమల్లేపల్లి మండలంలోని దంజీలాల్ తండా, చెన్నారం గ్రామంలో నిర్వహించిన శ్రీ బర్సుస్వామి, గణపతి,ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరై, స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ బర్సుస్వామి, గణపతి,ఆంజనేయ స్వామి వారిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జగన్, మాజీ సర్పంచ్ రామావత్ లలిత భీమ్సింగ్,నాయకులు రామావత్ కృష్ణ, రాము, ధర్మీ లాల్, మంగ్యా , లక్ష్మణ్, రవి, కిషన్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం "భూ భారతి" చట్టాన్ని తీసుకొచ్చింది..

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 30 (ప్రజాగొంతుక) : భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం "భూ భారతి" చట్టాన్ని తీసుకొచ్చిందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజలందరూ "భూభారతి" చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారం జోనల్ కార్యాలయంలో "భూభారతి" పై రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, ఎం.ఆర్.ఓ, శేరిలింగంపల్లి కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను డివిజన్, మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. ధరణి బూతాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త "భూభారతి" చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి.పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ డివిజన్లలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్, నాయకులు కట్ల శేఖర్ రెడ్డి, మహిళ.కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సునీత ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్, నాయకులు జవీద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు.

### మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 30 కొండమల్లేపల్లి.కొండమల్లేపల్లి మండల పరిధిలో బుధవారం రోజున విడుదలయిన పదవ తరగతి ఫలితాలలో కొండమల్లేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థిని,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదించినందుకు గాను మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు పాఠ్యంశాలను అర్థమయ్యేలా విద్యార్థులకు బోధించి, ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు...ప్రభుత్వ పాఠశాలలను నిత్యం సందర్శిస్తూ విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకుని వారికి అవసరమైన కనీస వసతులు కలిపిస్తూ,పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా వారికీ మనో ధైర్యం కల్పిస్తూ పరీక్షలకు ఉన్నతంగా సన్నద్ధమయ్యేలా వారికీ స్టడీ మెటీరియల్ అందచేసి విద్యార్థుల వెన్నంటే ఉంటూ ప్రోత్సాహస్తూ వస్తున్న రేఖా శ్రీధర్ రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాలల విద్యార్థులు ధన్యవాదములు తెలియచేయడం జరిగింది...

## అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి.

### %దీ=ాూం% జిల్లా నాయకులు దంతం రాకేష్



మేడిపల్లి మండలం 30 ఏప్రిల్ 2025ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ జిల్లా, పర్వతాపూర్ శివారు ప్రాంతంలో ఉన్న అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పదిరోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆందోళన నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుతెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దంతం రాకేష్ మాట్లాడుతూ.. అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు దాదాపు 240 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండావిద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ.. పోరాటాలు కొనసాగిస్తామని తెలియాజేయడం జరిగింది. ఈ ధర్నాలో %దీ=ాూం% నాయకులు వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.



విష్ణు మోహన్ చారి 523 మొదటి స్థానం ఇంగ్లిష్ మీడియం చౌడాపూర్ పాఠశాల



అనుపమ 517 రెండవ స్థానం తెలుగు మీడియం చాకల్ పల్లి పాఠశాల

## పదో తరగతి పరీక్షల ఫలితాలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది.తెలంగాణ పదో తరగతి ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు విడుదల చేశారు.చౌడాపూర్ మండలం లో మొత్తం 264 విద్యార్థులు పదవ తరగతి ఉండగా 262 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.ఇందులో 182 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండల టాపర్స్ గా మొదటి స్థానంలో విష్ణు మోహన్ చారి 523 ఇంగ్లిష్ మీడియం (చౌడాపూర్ పాఠశాల) రెండవ స్థానం లో అనుపమ 517 (తండ్రి శ్రీనివాసులు) తెలుగు మీడియం (చాకల్ పల్లి పాఠశాల).ఈ ఏడాది నుంచి పదో తరగతిలో గ్రేడ్ విధానాన్ని తొలగించిన అధికారులు తాజా ఫలితాల్లో విద్యార్థులందరికీ సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు,ఒక్కో సబ్జెక్టు కు గ్రేడ్లు కూడా ఇచ్చారు.



## ఎలిగేడు లో పౌరహక్కులదినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం ఈ సందర్భంగా అధికారులు ఎస్సీ కాలనీలో ప్రకటించి ఎవరైనా కులవివక్ష చూపిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు వివక్ష చూపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బసీరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావు ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య ఆర్ ఐ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అంజలి అంబేద్కర్ సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....

## పది ఫలితాల్లో జి ఆర్ వివేక వాణి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం




ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 30)సూర్యాపేట: బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నునావత్ మల్లీశ్వరి 600కు గాను558మార్కులు, ఎండి సమీరానాజ్ 551, మెహ్రూన్ మీర్జా 530, జి, సాన్విక 529, కె, వైష్ణవి 528, జె, గౌతమి 518, సిహెచ్, కీర్తి 514, పి, ప్రణయ్ 507, టి శ్రీనివాసరావు 507, జె, శ్రీకాంత్ 506 మార్కులను సాధించి ప్రతిభను కనబరిచినట్లు జి ఆర్ వివేక వాణి హై స్కూల్ కరస్పాండెంట్ సంతోష్ శర్మ బుధవారం తెలిపారు. మొత్తం 27 మంది విద్యార్థులలో పదిమంది 500 మార్కులకు పైగా, 11 మంది 400 మార్కులకు పైగా, అత్యుత్త ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

## పదో తరగతి ఫలితాలలో శ్రీనిధి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా




శేరిలింగంపల్లి ప్రతినిది ఏప్రిల్ 30 ( ప్రజాగొంతుక) : పదో తరగతి ఫలితాలలో కొండాపూర్ శ్రీనిధి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఈ పాఠశాలకు చెందిన పి.కీర్తన 575 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది..బి.శ్రీనిధి 557, కె.ఎక్స్విత్ 549 , బి.చరణ్ 549, జి.సూర్య వినయ్ 546, సుమిదాస్ 545, ఏం.జస్వంత్ 534 పి.అక్షిత 531 ,సిహెచ్ మణికంఠ 527 , టి.గౌతమ్ 527 ,పి.మేఘన వైష్ణవి 526 జి.కీర్తన 518మార్కులు సాధించి సత్తా చాటారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## నారాయణ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం..



ప్రజా గొంతుక జనగామ జిల్లాజనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం చాటారు. వి. శ్రేష్ట 572/600, బి.అభిరామ్571/600, జి దీక్షిత్ 570/600. సాధించగా, మొత్తం 47 మంది విద్యార్థుల్లో 550 కి పైగా 11 మంది విద్యార్థులు, 500 పైన 33 మంది విద్యార్థులకు, 19 విద్యార్థులకు 90 శాతం, మార్కులను సాధించగా, ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను డీజీఎం రిజ్వానా మేడం, ప్రిన్సిపల్ ఫర్హానా, ఆర్ఐ శ్రీనివాసాచారి, అకాడమిక్ డీన్ విక్రమ్ ఏవో అన్వర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## పదవ తరగతిఫలితాలలో అగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాల విజృంభన



ప్రజా గొంతుక/జనగామజనగామ పట్టణంలోని హన్మకొండ రోడ్ దయా నిలయం వద్ద గలఅగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ టి ఆదిత్య 536 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల యాజమాన్యం తల్లి తండ్రి లేనటువంటి ఇట్టి విద్యార్థిని చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించగా పాఠశాలకు మంచి పేరును తీసుకొచ్చినటువంటి ఆదిత్యను పాఠశాల డైరెక్టర్ కే యం జాన్, కరస్పాండెంట్ జయమణి జాన్ ఆదిత్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాగొంతుక) : హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 1 శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పుష్కర శ్రీ సీతా రాముల స్వామి వారి కల్యాణంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నేతృత్వంలో అభినందనీయం సేవా కార్యక్రమం



ప్రజా గొంతుక / శంషాబాద్ ప్రతినిధి తీగల. సాయి రాకేష్)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్ఖూడ గ్రామంలో, లిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డా. రామ్ రాజ్ పర్యవేక్షణలో బిగ్ టీవీ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థుల కోసం ఏర్పాటు చేయడం విశేషం.గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువత కోసం ప్రత్యేకంగా గుండె సంబంధిత వ్యాధులు, బిపి, షుగర్, జీవనశైలీ సమస్యలకు పరీక్షలు నిర్వహించడంతోపాటు,




అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అదనంగా, 2%ణ% ఎకోనామిక్స్ పరీక్షలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ కూడా నిర్వహించారు. ఈ శిబిరంలో 500 మందికి పైగా ప్రజలు వైద్య సేవలు పొందడం గమనార్హం.ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూరాజకీయ నాయకులు కేవలం హోదాలకే పరిమితం కాకుండా, ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇలా ముందుకు రావాలి. ప్రతి గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు కావాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని నిజం చేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.వైద్య శిబిరం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన డా. రామ్ రాజ్, డా. నరేష్, డా. గోవర్ధన్, డా. అనురాధ, డా. విజయలక్ష్మిలిలిలకు గడ్డం శేఖర్ యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డా. రామ్ రాజ్ మాట్లాడుతూ "ప్రతి గ్రామానికి ప్రాథమిక వైద్య సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో లిమ్స్ హాస్పిటల్ తరపున ఇలాంటి శిబిరాలు కొనసాగిస్తాం" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్ఖూడ ఎంపీటీసీ అశోక్ కుమార్, పార్టీ నాయకులు, సి ఎహ్ శేఖర్, గడ్డం మల్లేష్ యాదవ్, బంగారం కుమార్, టీ కుమార్ గౌడ్, రాకేష్, సంజు, జగదీష్ యాదవ్, వినోద్ కుమార్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.